పత్రికా ప్రకటన,

సామర్లకోట, జూన్-06, 2018.

ప్రజలకు మేలైన పాలన అందించడమే ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రధాన ధ్యేయమని ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. స్థానిక రైల్వే కళ్యాణ మండపంలో సామర్లకోట అర్బన్, రూరల్‌కు సంబందించిన 5వరోజైన బుధవారం విజ్ఞాన రాష్ట్రం, ఉపాధికల్పనపై నవనిర్మాణ దీక్ష జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, జిల్లాకలెక్టర్ కార్తికేయమిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు అందచేసి మేలైన పాలన అదించడమే ముఖ్యమంత్రి ఉద్దేశ్యమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన పథకాలను ప్రవేశపెట్టి వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కొత్త రాజధాని నిర్మాణానికి 34 వేల ఎకరాలు రైతులు నుండి సేకరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నదులను అనుసంధానం చేసి నీటి ప్రాజెక్టులను నిర్మించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం 55 కోట్లు ఖర్చుపెట్టిందన్నారు. మనజిల్లాలో గోదావరి జలాలను ఏలేరు అనుసందానం చేయడానికి 1600 కోట్లుతో పురుషోత్తమ ప్రాజెక్టును నిర్మించుకోవడం జరిగిందని చెప్పారు. 2019 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడం జరుగుతుందని చెప్పారు. ఇళ్ళులేని నిరుపేదలకు ఇళ్ళ నిర్మాణానికి రాష్ట్రంలో 19 లక్షల ఇళ్ళు ముఖ్యమంత్రి మంజూరు చేయించారని అన్నారు. ఎస్.సి, ఎస్.టి., బి.సి, కాపు, బ్రాహ్మణ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటి ద్వారా రుణాలను వివిధ సంక్షేమ పథకాలను పొందడానికి చర్యలు చేపట్టి అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో విద్యాప్రమాణాలు మెరుగుకు విద్యకు అధిక నిధులను కేటాయించి పేద ప్రజల పిల్లలను విద్యావంతులుగా చేసి ఉన్నతమైన స్థానాల్లో నింపడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. న్యాయమైన విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో అందించడానికి అర్హత కలిగి మెరిట్ ఉన్న ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుందని చెప్పారు. ఉచిత విద్యతోపాటు ఉచిత బట్టలు, పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం, స్కూలు భవనాలు, కంప్యూటర్‌లో శిక్షణ, తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. నిరుద్యోగులకు శిక్షణా నైపుణ్యత కార్యక్రమాలు ఏర్పాటు చేసి జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. మహిళలకు డ్వాక్రాగ్రూపులు ద్వారా రుణాలను అందించి ఆర్థికంగా బలోపేతం చేశామన్నారు. వీరికి శిక్షణ కూడ ఇస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో లక్షా 51 వేలు ఓటర్లు కలిగి ఉన్నారని వీరిలో అర్హత కలిగిన వృద్దులకు, వికలాంగుల, వితంతువుల పించన్లు క్రింద 30 వేల మందికి అందచేస్తున్నామని మంత్రి చెప్పారు. నియోజకవర్గంలో డ్రైన్లు త్రాగునీరు, కమ్యూనిటీ భవనాలు, వివిధ మతాల ప్రార్థనా మందిరాలు, సిసిరోడ్లు, స్మశానవాటికలు, పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలు నిర్మిస్తున్నామని చెపారు. సామర్లకోట,పెద్దాపురం ప్రధాన రహదారులను, డబల్‌రోడ్, సెంటర్ లైటింగులతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. క్రీడారంగాలను ప్రోత్సహిస్తున్నామని పెద్దాపురంలో స్టేడియంను, సిమ్మింగు పూల్‌ను కూడ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పరిపాలనా సౌలభ్యంకోసం నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాలను, ఆధునీకరించి కొత్త భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సంవత్సరం చివరికి నూరుశాతం అభివృద్ధి పనులు పూర్తిచేసి రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని మొదటిస్థానంలో ఉంచడానికి కృషి చేస్తున్నామని చెప్పారు.

- - 2 - -

ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ కార్తికేయమిశ్రా మాట్లాడుతూ భారత దేశంలోనే తూర్పుగోదావరి జిల్లా గత సంవత్సరం ఉపాధిహామీ పనులు క్రింద 650 కోట్లు ఖర్చుచేయడం జరిగిందని, వీటిలో పెద్దాపురం నియోజకవర్గానికి ఎక్కువ నిధులు ఖర్చుచేయడం జరిగిందని తెలిపారు. బ్యాంకు లింకేజ్ క్రింద నియోజకవర్గంలో 15 కోట్లు రుణాలను వివిధ వర్గాల వారికి ఇప్పించామని, ఈ సంవత్సరం చివరి నాటికి తిరిగి ఎక్కువ రుణాలు మంజూరు చేయిస్తామని అన్నారు. ఈ సంవత్సరం నియోజకవర్గంలో 75 కిలోమీటర్లు సి.సి.రోడ్లు నిర్మించమని మంత్రిగారు కోరారని దీనిని కూడ పూర్తిచేస్తామని చెప్పారు. కాపు, ఎస్.సి, బి.సి, వారికి పెద్దస్థాయిలో రుణాలను మంజూరు చేశామని చెప్పారు. పెద్దాపురం నియోజకవర్గంలో రోడ్డు విస్తరణ పనులు ఆర్ అండ్ బి శాఖద్వారా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఆరునెలల్లో దాదాపు నియోజకవర్గంలో చేపట్టిన అన్ని పనులను పూర్తిచేస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో మంత్రి అహర్నిషలు కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. అనంతరం రూరల్‌కు సంబందించిన 690 మందికి, పట్టణానికి సంబందించిన 41 మందికి కొత్త పించన్లను మంత్రి అందచేశారు.

ఈ కార్యక్రమంలో ముందు బుర్రకథకళారూపం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళాకారుల ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. కార్యక్రమానికి మొదట మంత్రి, ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నవనిర్మాణ దీక్ష ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మన్యం పద్మావతి, ఎంపిపి ఆకుల సత్తిబాబు, జెడ్.పి.టి.సి గుమ్మళ్ళ విజయలక్ష్మి, ఏ.ఎం.సి చైర్మన్ పాలకుర్తి శ్రీనివాసాచార్యులు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ అడబాల కుమారస్వామి, ఏ.ఎం.సి వైస్‌చైర్మన్ అడబాల చిట్టిబాబు, జిల్లా తెలుగురైతు ప్రధాన కార్యదర్శి గంగుమళ్ళ సత్యనారాయణ, ఆర్డీఓ వి.విశ్వేశ్వరరావు, కమీషనర్ వెంకటేశ్వరరావు, ప్రత్యేక అధికారి రాజశేఖర్, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

---

// సమాచార శాఖచే జారీ //

నెట్లో ఫొటోలు:

(1) 01 నవనిర్మాణ దీక్షలో ప్రసంగిస్తున్న ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప.

(2) 02 నవనిర్మాణ దీక్షలో ప్రసంగిస్తున్న జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రా.

(3) 03 నవనిర్మాణ దీక్షలో కొత్త పించన్లు పంపిణీ చేస్తున్న మంత్రి.

(4) 04 పాల్గొన్న ప్రజానీకం.

(5) 05 బుర్రకథ కళాకారులు.